170) సామంతం

ప॥ హరి నీప్రతాపమున కడ్డమేది లోకమున । సరి వేరీ నీకు మరి సర్వేశ్వర ॥

చ॥ నీవు నీళ్ళు నమలితే నిండెను వేదములు । యీవల దలెత్తితేనే యింద్రపదవులు మించె ।
మోవ మూతి గిరిపితే మూడు లోకాలు నిలిచె । మోవిబార నవ్వితేనే ముగిసి రసురులు ॥

చ॥ గోర గీరితే కొండలెల్ల దెగబారె । మారుకొంటే బయటనే మడుగులై నిలిచె ।
చేరి యడుగువెట్టితే శిలకు బ్రాణము వచ్చె । కూరిమి గావలెనంటే కొండ గొడగాయను ॥

చ॥ కొంగుజారినంతలోనే కూలెను త్రిపురములు । కలగి గమనించితేనే కలిదోషములు మానె ।
రంగుగ నీశరణంటే రక్షించితి దాసులను । ముంగిట శ్రీవేంకటేశ మూలమవు నీవే ॥